సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు 8



# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ఈ సోమవారం మొత్తం 129 ఫిర్యాదులు రాగా,73 పిర్యాదులు జిల్లా అధికారులకు,56 రెవిన్యూ శాఖకు వచ్చాయి . ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వర్షం కారణంగా గ్రామాలలో నీరు నిలువ లేకుండా చూడాలని, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా శానిటేషన్ చేయా లని. చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.





# డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు

డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు
తెలంగాణ కేబినెట్ నిర్ణయం
ముందుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు
గ్రామాల్లో ఊపందుకున్న ఎన్నికల వేడి
ఉమ్మడి జిల్లాలో ఆశావాహుల్లో ఉత్కంఠ

**మేజర్ న్యూస్, ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో :** ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల అవుతున్న నేపథ్యంలో మొదట డిసెంబర్ ఒకటి నుంచి తొమ్మిది వరకు ప్రజాపాలన వారోత్సవాలు జరిపి అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ కోర్టు పరిధిలో ఉండటంతో పార్టీలపరంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై క్యాబినెట్లో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ఇటీవల జూబ్లీ హిల్స్ ఎన్నికల ఫలితాలతో ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గెలుపొందేందుకు డిసెంబర్ చివరి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో మొదటగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు చర్చ జరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశావాహులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామ పంచాయతీలు, 15,076వార్డులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా సూర్యాపేట జిల్లాలో 475, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలకు ఎన్నికలు డిసెంబర్లో నిర్వహించాలని ప్రభుత్వం క్యాబినెట్లో చర్చించినట్టు తెలుస్తుంది. జూబ్లీ హిల్స్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఊపు మీద ఉండటంతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం కాగా కాంగ్రెస్ పార్టీని ఢీకొట్టేందుకు ప్రతిపక్ష (మిగతా వార్త 2వ పేజీలో)

# కొండెక్కిన కూరగాయల ధరలు

మొంథా తుఫాన్ ప్రభావంతో తగ్గిన దిగుబడి
కార్తీక మాసంలో పెరిగిన కూరగాయల ధరలు
సామాన్యులు కూరగాయలు కొనుగోలు చేయలేని పరిస్థితి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా కూరగాయల ధరలు చుక్కల నంటుతున్నాయి. సామాన్యులు కూరగాయలను కొనుగోలు చేయాలంటే బెంబేలెత్తుతున్నారు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలలో కూరగాయల దిగుబడి ఎక్కువగా ఉండి రేట్లు తక్కువగా ఉండేది. ఈ ఏడాది పరిస్థితి రివర్స్ అయింది. ఇటీవల వర్షగా కురిసిన వర్షాలు, మొంథా తుఫాను కూరగాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో కూరగాయలు దిగుబడి తగ్గిపోయి విపరీతంగా ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు లబోదిబోమంటున్నారు. కొత్త పంటలు చేతికి రావాలంటే మరికొంత సమయం పట్టే అవకాశం ఉండడంతో ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చే కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. అదేవిధంగా కార్తీక మాసంలోఅయ్యప్ప మాలలను ధరించిన వారు ఉండడంతో కూరగాయల వినియోగం పెరిగింది. ఇదే సమయంలో నాన్ వెజ్ వాడకం తగ్గింది. కూరగాయలు, ఆకుకూరల దిగుబడి తగ్గడంతో మార్కెట్లలో ధరలు విపరీతంగా పెరిగాయి దీంతో పేదలు, సామాన్య ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులకు గురౌవుతున్నారు. మార్కెట్లో ప్రస్తుతం టమాట కిలో ధర రూ. 50, చిక్కుడు 100, పచ్చిమిర్చి 70, క్యారెట్ 80, బెండ, వంకాయ 70 రూపాయలు కాగా బీరకాయ రూ. 80, కాకర 80, దోసకాయ 60, బీట్ రూట్ 80, గోబీ పువ్వు 80, ఉల్లి ఉల్లిగడ్డలు 40, ఆలుగడ్డలు సైతం 50 రూపాయలకు చేరుకున్నాయి. ఆకుకూరల పరిస్థితి చెప్పనక్కరలేదు 20 రూపాయలకు రెండేసి కట్టలు ఇస్తున్నారు. అదేవిధంగా కోతిమీర పుదీనా కట్టల ధరలు కూడా విపరీతంగా పెంచారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా కూరగాయల ధరలు ఒకేసారి రెండింతల కు పెరిగాయి. ఒక చిన్న కుటుంబానికి సైతం రూ . 500 ల తో కూరగాయలు కొనుగోలు చేస్తే రెండు రోజులకు సరిపడ వస్తలేవు అని సామాన్య మధ్యతరగతి ప్రజలు (మిగతా వార్త 2వ పేజీలో)

# ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.గ్రీవెన్స్ లో సోమవారం పలు ఫిర్యాదులను పరిశీలించి ఎస్పీ మాట్లాడారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఊగుతున్న ఉయ్యాల పుస్తకావిష్కరణ

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** బాల గేయాలు విద్యార్థులలో ఆనందాన్ని కలిగించడమే కాకుండా ఆలోచనలను ఉత్సాహాన్ని రేకెత్తించే విధంగా ఉపకరిస్తాయని ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు.సోమవారం 58వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో"ఊగుతున్న ఉయ్యాల"పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బుచ్చిరెడ్డి రాసిన గేయాలు బాలల హృదయానుభూతికి అద్దం పట్టే విధంగా ఉన్నాయని కొనియాడారు.ప్రముఖ గాయకుడు అంబటి వెంకన్న మాట్లాడుతూ బాల సాహిత్యంలో కృషి చేస్తున్న బుచ్చిరెడ్డి బాల గేయాలు రాయడం అభినందనీయమని తెలిపారు. భాష పట్ల ప్రేమ కలిగే విధంగా ఇవి విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం అంబటి వెంకన్న పాటలు పాడి అందరినీ మంత్రముగ్ధులు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి బాలమ్మ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి,పున్న అంజయ్య,ఎలికట్టె శంకర్ రావు, రాష్ట్ర



గ్రంథాలయ సంఘం కార్యదర్శి వేణుగోపాల్ చార్యులు,రాజేశం,శ్రీను,మల్లేశం కోమటిరెడ్డి అరుణ, సత్యనారాయణ రెడ్డి గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ పాదయాత్రను విజయవంతం చేయండి



**సంస్థాన్ నారాయణపురం,మేజర్ న్యూస్ :**నాయి బ్రాహ్మణ సమస్యల సాధనకై జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 18న జరిగే నాయి బ్రాహ్మణ పాదయాత్రను విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సికిలమెట్ల ప్రభాకర్ కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నాయి బ్రాహ్మణ నాయకులు ఎల్బీనగర్ నుండి ట్యాంక్ బండ్ వరకు జరిగే పాదయాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణ నాయకులు మన సమస్యల కోసం పోరాటానికి అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,కిరణ్, స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కవిత

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల తహసిల్దారుగా బండా కవిత సోమవారం తహసిల్దారు కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## రాష్ట్ర స్థాయి ఖో ఖో గేమ్స్ కు ఎంపికైన ఎల్క పూజ



**నూతన్‌కల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎల్క పూజ అండర్ 14 రాష్ట్ర స్థాయి ఖో ఖో గేమ్స్ కు ఎంపికైనట్లు ప్రధా నోపాధ్యాయులు రాములు నాయక్ సోమవారం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలికల విభాగంలో జిల్లా జట్టు తరపున ఎంపికైనట్లు వారు తెలిపారు.ఎంపికైన పూజ ను,ఫిజికల్ డైరెక్టర్ చెరుకు నాగేందర్ ను మండల విద్యాధికారి రాములు నాయక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా కార్తీక సోమవారం పూజలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నిండా ఓం నమః శివాయ నినాదాలతో భక్తి వాతావరణం నెలకొన్నది. ఉదయం 4 గంటల నుండే ఆలయ ప్రధాన కొండోజు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శిష్య బృందం శ్రీరామోజు మహేష్ ఆలయంలో గోపూజ, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, లింగార్చన వంటి శైవ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా బిల్వపత్రాలతో భక్తులు శివారాధన చేశారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సాయంత్రం నిర్వహించిన కార్తీక దీపారాధన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. దీపాల వెలుగుతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరామోజు మహేష్ మాట్లాడుతూ కార్తీకమాసంలో చివరి సోమవారం ఎంతో పుణ్యప్రదమైనదనీ, శివారాధన చేస్తే అష్టైశ్వర్యాలు, శాంతి, శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు.

## రేషన్ షాప్‌లో బూజు పట్టిన సన్న బియ్యం పంపిణీ



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం నాణ్యతపై కొత్తగా చర్చ మొదలైంది. నేరేడుచర్ల మండలంలోని బక్కయ్య గూడెం గ్రామంలోని రేషన్ షాప్‌లో నవంబర్ నెల సన్నబియ్యం పంపిణీలో నాసిరకం బియ్యం బయటపడింది. బియ్యం తీసుకోవడానికి వచ్చిన ఒక లబ్ధిదారుడు సంచిని తెరిచి చూడగా అందులో పురుగులు, బియ్యపు ఉండలు,బూజు పట్టి ఉన్నాయి. ఈ విషయం గురించి లబ్ధిదారుడు డీలర్‌కు తెలుపగా బియ్యం మార్పిడి చేయడానికి డీలరు నిరాకరించాడని లబ్ధిదారుడు తెలిపారు. తర్వాత లబ్ధిదారుడు బియ్యం నాణ్యతపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో మరో సంచిని తెరిచి పరిశీలించి బియ్యాన్ని మార్చి సరఫరా చేశారు. రేషన్ షాపులో డీలర్ నాసిరకం సన్న బియ్యంపంపిణీ చేస్తున్నారని, అధికారులు నాణ్యతపై తనిఖీలు చేపట్టి, నాసి రకం స్టాక్‌ను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**డీలర్ వివరణ**ఈ స్టాక్ నవంబర్ నెలలోనే వచ్చిందని,మధ్య మధ్యలో ఇలాంటి సంచులు దర్శనం ఇస్తున్నాయని. మేము ఎటువంటి తప్పు చేయలేదన్నారు.

## కొండెక్కిన కూరగాయలు ధరలు

(మొదటి పేజీ తరువాయి)

లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు చేపడితే తప్ప రికార్డితే కానీ డొక్కాడని ప్రజలు మూడు పూటలా భోజనం చేసే పరిస్థితి లేదు. అధిక వర్షాలు, తుఫాన్ కారణంగా కూరగాయలు మార్కెట్లోకి దిగుబడి కాకపోవడంతో వ్యాపారులు ధరలను విపరీతంగా పెంచారు. ఇక చిల్లర వ్యాపారులు ఏ కూరగాయలైన 100 రూపాయలకు తక్కువ కాకుండా విక్రయిస్తున్నారు. పెద్ద మార్కెట్లలోనే ధరలు విపరీతంగా పెరగడంతో చిన్న వ్యాపారులు 100 రూపాయలకు తక్కువ లేకుండా విక్రయిస్తున్నారు. దీంతో కూలి నాలి చేసుకునే సామాన్య పేద ప్రజలు కొండెక్కిన కూరగాయల ధరలను చూసి లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ధరల ను నియంత్రించి మార్కెట్లలో బోర్డులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కూడా సర్పంచ్ ఎన్నికలపై దృష్టి సారిస్తున్నాయి. స్థానిక ఎన్నికల పోరుకు సన్నాహాలు ముమ్మరం కావడంతో గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే లక్ష్యంతో ఇతర రాజకీయ అంశాలు, కోర్టు తీర్పుల నేపథ్యంలో వాయిదా పడుతూ వస్తుంది. చివరకు పాత పద్ధతిలో రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహిస్తే ఎటువంటి ఇబ్బంది లేదని ఇటీవల కోర్టు స్పష్టం చేయడంతో పాటు ఎన్నికలు డిసెంబర్ చివరి నాటికి నిర్వహించాలని క్యాబినెట్ లో మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించినట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ డిసెంబరు ఒకటవ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజా పాలన వారోత్సవాలు నిర్వహించి అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు మొదట సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నట్లు విశ్వాసన్నీయ సమాచారం. స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధి పొందాలని లక్ష్యంతో రేవంత్ రెడ్డి సర్కార్ ఉండడంతో గ్రామాల్లో కూడా రాజకీయ సందడి నెలకొంటుంది. సర్పంచ్ ఎన్నికలకు మరో నెల రోజులే గడువు ఉండడంతో అభ్యర్థుల విషయంలో చర్చలు గ్రామాల్లో మొదలైనట్లు తెలుస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆశావాహులు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపు ప్రారంభం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం కోయిగూర వాని బావి గ్రామానికి చెందిన పులకరం కృష్ణ నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డు నందు ప్రకాశం బజారుకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును సోమవారం గుర్రంపోడ్ మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించి జీవితంలో స్థిరపడాలని అన్నారు.జై హనుమాన్ ఎలక్ట్రికల్స్ ప్రోప్రైటర్ పులకరం కృష్ణ మాట్లాడుతూ.. తమ వద్ద అన్ని రకముల ఎలక్ట్రికల్ సామానులు,టీవీలు, రిఫ్రిజిరేటర్లు,వాషింగ్ మేషిన్లు,ఎయిర్ కూలర్లు సరసమైన ధరలకు లభిస్తాయని, గుర్రంపోడు మండల పరిసర ప్రాంత ప్రజలు జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును సందర్శించి తమ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆవుల వెంకన్న యాదవ్,అయితగోని శంకర్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్,నల్లగొండ నేషనల్ ఎయిర్ కూలర్స్ అధినేత ఎం.డీ షరీఫ్,పులకరం కృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ గ్రామానికి చెందిన పోలేపల్లి సైదులు ,అనే లబ్దిదారులకు గ్రామ మాజీ సర్పంచ్ మస్రత్ సైయద్ మియా, సీఎం సహాయనిధి చెక్కులను 34000 వేల అందజేశారు.

# మత్స్యకారుల కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నాగార్జునసాగర్,మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం నాగార్జునసాగర్ జలాశయంలో 27 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా సోమ వారం 10 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నాగా ర్జునసాగర్ జలాలలో చాప పిల్లలని వదిలారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ మత్స్యకారుల కుటుంబాల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జు నసాగర్ కృష్ణ నదిలో చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వారిఅభివృద్ధికి అండ తోడ్పడుతా యని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందు బాటులో ఉండాలన్నారు. చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియపరచాలన్నారు.ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ?ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా సంతోషకరం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే



జయవీర్ రెడ్డి కి, ప్రభుత్వానికి,మత్స్యశాఖ అధికారులకు,సంఘ సభ్యుల తరఫ ున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకురి రాంబాబు,మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులునాగరాజు,ఓబిసి నాయకులు జంగన్న,జిల్లా మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీను,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ అలీ,కిషోర్,రఘురామ్,మధు నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం కార్యదర్శి కందల తాతారావు,ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్,మాజీ అధ్యక్షు లు కోడా అప్పారావు,కమిటీ నెంబర్ లు,సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పదవతరగతి పరీక్ష ఫీజులు చెల్లించిన అంజయ్య



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కరక్కాయలగ ూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఫీజును ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య సోమవారం చెల్లించారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరి గిన కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనందించిన అంజయ్య దాతృత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాసరావు, ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి అత్తి వెంకటేశ్వర్లు, ఎస్ టి యు మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహ రావు, ఆర్థిక కార్యదర్శి జయరామ్ పాల్గొన్నారు.

## ప్రాణ రక్షణ కల్పించండి..

**నూతనకల్, మేజర్ న్యూస్ః** నాకు ప్రాణ రక్షణ కల్పించండి అని మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి నాగరాజు మండల పోలీస్ అధికారి నాగరాజు ను సోమవారం వేడుకున్నారు.నాకు గత కొన్ని రోజుల నుండి నాగారం మండలానికి చెందిన చిప్పలపల్లి పండు ఫోన్ లు చేస్తూ,వాట్సప్ మెసేజ్ ల ద్వారా నన్ను చంపుతానని బెదిరించడంతోపాటు ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మెసేజ్ లు పెడుతున్నారని తెలిపారు.కావున అతనిపై చట్టారీత్యా చర్యలు తీసుకోని నాకు ప్రాణ రక్షణ కల్పించి తగిన న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు వారు తెలిపారు.

## దాచేపల్లి పద్మకి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే



**చింతపల్లి, మెజర్ న్యూస్ః** చింతపల్లి మండల కేంద్రంలో దాచేపల్లి మధు మాతృ మూర్తి దాచేపల్లి .పద్మ మృతి చెందిన విషాదకర సంఘటనపై దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ .బాలునాయక్ విచారం వ్యక్తం చేశారు. నేడు ఆయన వెళ్లి పద్మ భౌతిక దేహానికి పూలమాల అర్పించి ఘనంగా నివాళులర్పించారు. తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ సర్పంచ్ ముచర్ల .యాదగిరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు , మధు కుటుంబ సభ్యులు,బంధువ ులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** పురపాలక కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సోమవారం బందారపు శివ-నాగలక్ష్మి దంపతులు,కూతురు అనన్య పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మాలదారులకుఅన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిం చారు.కార్యక్రమంలో తూర్పునూరి నరసింహ గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, మహేష్ గౌడ్, తూర్పునూరు సాయిలు, వరగంటి వెంకటేష్ గౌడ్, ఆలయ ప్రధానార్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ సరిగాలేక ఇబ్బందులు



**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః** సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు.సోమవారం తుర్క పల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని బీసీ కాలనీని పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో బీసీ కాలనీ ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు సిసి రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ లేక అక్కడి కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి సిసి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, కార్యదర్శి గుండెబోయిన వెంకటేశం, కాలనీవాసులు కసిర బోయిన కనకరాజు, కసిర బోయిన ఐలమ్మ, మల్లమ్మ ,సహస్ర, సాయి ,రాసాల లాస్య లతా, తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో ఉచిత మెగా వైద్య శిబిరం



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని చల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంత సుధాకర్ సహకారంతో మేడ్చల్ మెడిసిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది డాక్టర్ సాయి దీప్, రియా, పల్లవి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 140 మందికి బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు, వరిబీజము,బీజకుట్టు, గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 40 మందికి వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి హాస్పిటల్ కు రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య.మునిగడప కనకయ్య,మీస బాల మల్లయ్య,శ్యామల రమేష్,గుంటి కరుణాకర్,గడమల్ల యాదేందర్,లంకోజి వెంకటేశం మరియ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సుధాకర్, శేఖర్ రాకేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహా నిరసన సభకు హాలియా కాంగ్రెస్ నాయకులు




**హాలియా, మేజర్ న్యూస్ః** హైదరాబాద్ లోని గాంధీభవన్లో ఓట్లు దోచుకునే బిజెపికి, దానికి వత్తాసు పలికే ఎన్నికల కమిషన్ కుట్రకు వ్యతిరేకంగా హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన ఓటు చోరీపై మహా నిరసన సభకి నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి సూచన మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఐతగోని మధు, త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన వేణు గౌడ్, నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ మద్దాల భాను , అనుముల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోలే మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా సుంకిశాల వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



**వలిగొండ, మేజర్ న్యూస్ః**మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది స్వామివారి కళ్యాణానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణానికి వలిగొండ మండల ప్రజలతో పాటు వివిధ మండలాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి కళ్యాణంలో పాల్గొని పూజలు చేశారు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో ముందస్తుగా ఆలయ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కళ్యాణోత్సవంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఓ శాలివాహన కళాశాల నీ రూపం ఎక్కడ....?



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** శాలివాహన కళాశాల అంటే తెలియని వారు ఉండరు. 45 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు పాఠాలు నేర్పిన ఆ కళాశాల ఒక దేవాలయం. అక్కడ చదువుకున్న విద్యార్థులకు శాలివాహన అంటే మమకారం ఎక్కువే. ఆ కళాశాల లోపలికి వెళ్లి: గతకాల చిరస్మృతులను గుర్తు చేసుకుంటూ అదే కళాశాలలో ఎంతోమంది విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలు సైతం నిర్వహించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ చందర్ రావు ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులను చేసే దిశగా పోరాడారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ అనుబంధాన్ని విద్యార్థులతో పెన వేసుకున్న సందర్భాలు చిరస్మరణీయం. విద్యార్థుల చిరునవ్వులు సతీష్ చంద్రరావు సార్ ఆత్మీయ పలకరింపుతో ఆ కళాశాల విద్యార్థులకు రోజు ఒక పండగే. కష్టపడి చదివే నేర్పరి సతీష్ చందర్ రావు. ముఖంలో కల్మషం లేని ఆ చిరునవ్వుతో విద్యార్థులకు విద్యా బోధనలు నేర్పిన గురువు. 45 సంవత్సరాల క్రితం పురుడు పోసుకున్న శాలివాహన కళాశాల అంటే జిల్లాలో తెలియని వారు ఉండరు. ఒకప్పుడు వెలుగు వెలిగిన కళాశాల మెల్ల మెల్లగా డౌన్ ఫాల్ అయిపోయింది. కాలేజీ మూసివేసిన సరే సతీష్ చంద్రరావు కళాశాల చెట్ల కిందే హాయిగా గడిపేవారు. ఆయన అకాల మరణించడంతో ఆ కళాశాలకు నీలి నీడలు కమ్ముకున్నాయి. ప్రైవేటు రియాల్టర్ల కన్ను ఆ చదువుల తల్లి దేవాలయంపై పడడంతో మెల్ల మెల్లగా కళాశాల రూపురేఖలు మారిపోయాయి. ఒక వర్గానికి సంబంధించిన వ్యక్తులు కళాశాల స్థలం తమదేనంటూ ఫిర్యాదు చేయడంతో నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు కళాశాల ప్రాంగణంలోకి వెళ్లి విచారించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ చందర్ రావు బతికున్నంత కాలం గొడవలు జరగలేదని ఆయన మరణాంతరం కబ్జాకు యత్నిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్న పరిస్థితి నెలకొంది.

## ఓటు చోరీ మహానిరసన లో పెద్దగోని మౌనిక




**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమంలో పట్టణ కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీఅధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని మౌనిక గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీ పై నిరసనలు ఉధృతం చేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని ఇంటింటికి తీసుకెళ్లాలని కోరారు.

## క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మీడియా సమావేశం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** భువనగిరి నియోజకవర్గంలోని సాగు నీరు అందించే భునాది గాని ,పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి పల్లి కాల్వలకు 485 కోట్లు రూపాయిలు మంజూరు చేయించాం.కాల్వల పనుల నేపద్యంలో క్రాఫ్ హాలీడే లేకుండా కాల్వల నిర్మాణం పనులు చేయాలని నిర్ణయించాం.వచ్చే ఏప్రిల్ నుంచి జూన్ మాసంలో మూసి నీళ్లు కిందికి రాకుండా మూసి పై భాగంలో పనులు ప్రారంభిస్తాం.ఇప్పుడు కింద భాగంలో కాల్వల నిర్మాణం పనులు చేయిస్తున్నాము కాల్వల నిర్మాణముకు అవసరమైన భూ సేకరణ డబ్బులను రైతుల అకౌంట్లు త్వరగా జమ చేస్తామని అన్నారుకాల్వల నిర్మాణ పనులకు ప్రతి ఒక్క రైతులు అందరూ సహకరించాలి కోరారు ఎంతోమంది మూసి ప్రక్షాళన కోసం పాదయాత్రలు చేశారు స్వయాన సీఎం బ్రిడ్జి నిర్మాణ పనులకు 47 కోట్లు సాంక్షన్ చేశారు.టెండర్లు పూర్తయ్యాయి పనులు కూడా ప్రారంభిస్తాం సీఎం రేవంత్ రెడ్డి ని కూడా మన నియోజకవర్గంలో 11 వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి శంకుస్థాపన పనులకు రావాలని కోరామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.తెలిపారు

## ఆర్థిక ఇబ్బందులతో కౌలు రైతు ఆత్మహత్య

మునుగోడు,మేజర్ న్యూస్:ఆర్థిక ఇబ్బందులతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మునుగోడు మండల కేంద్రంలో చోటు చేసుకున్నది.దస్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడ్ పట్టణ కేంద్రానికి చెందిన పిట్టల సురేందర్ (27) ఆరు ఎకరాల భూమినీ కౌలుకు తీసుకొని పత్తి పంట వేసాడు.పత్తి పంట కోసం ఇటీవల నెలవారి వాయిదాలో మూడు లక్షల రూపాయల అప్పు చేసి ఆటో తీసుకున్నాడు. ఈ సంవత్సరం కురిసిన అకాల వర్షాల కారణంగా పత్తి పంట దిగుబడి సరిగా రాకపోవడంతో తీసుకున్న ఆటో నెలవారి వాయిదాలు కట్టడం భారమైంది.దీంతో మనస్థాపనికి గురైన సురేందర్ జీవితం పై విరక్తి చెంది ఆదివారం రాత్రి కౌలుకు చేస్తున్న భూమి వద్దకు వెళ్ళి పురుగుల మందును తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం జిల్లా కేంద్ర వైద్యాశాల, నల్గొండ కు తరలించగా, అక్కడి డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లుగా తెలిపారు.మృతిని తండ్రి బుచ్చయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఏఎస్సై పీ.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..!

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా,ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు.సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 67 మంది విద్యార్థులు వివిధ రకాలుగా పాత్రలు పోషించి వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి టి విజిత మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు బయటికి వెలికి తీసేందుకే స్వపరిపాలన దినోత్సవం ఉపయోగపడుతుందన్నారు.

## కోదాడ పట్టణంలో పోస్ట్ ఆఫీస్ నిర్మాణం చేయాలి



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ పట్టణంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ శాశ్వత భవన నిర్మాణం పై పబ్లిక్ క్లబ్లో అఖిలపక్ష కమిటీ సమావేశం సోమవారం డాక్టర్ సుబ్బారావు అధ్యక్షతనసమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సొంత భవనం లేక ఉన్న భవనానికి పార్కింగ్ ప్లేస్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారన్నారు కొన్ని ఏళ్ల క్రితం పాత పోస్ట్ ఆఫీస్ భవనాన్ని తీసివేసి ఖాళీ స్థలం అలాగే ఉంది భవనం పునర్నిర్మాణం నోచుకోనందున స్థానిక రాజకీయ ప్రతినిధులు వివిధ ప్రజాసంఘాల నాయకులు మేధావులు కలిసి పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణ సాధన కమిటీ గా ఏర్పడింది. రాబోయే రోజుల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించే విధంగా అధికారులను సంప్రదింపులు చేయటం కోసం ఈ యొక్క కమిటీ ఏర్పాటు చేయటం చేయడం జరిగింది. ఈ సమావేశంలో గంధం బంగారు, రావెళ్ల సీతారామయ్య, పైడిమర్రి సత్తిబాబు, షేక్ నయీమ్, కుదరవెల్లి బసవయ్య, పొడుగు హుస్సేన్, బొలిశెట్టి కృష్ణయ్య, ఎం ముత్యాలు, రాయిపూడి వెంకటేశ్వరరావు, కనగాల జనార్ధన్, ఆర్టిస్టు బాబు, పందిరి సత్యనారాయణ, బొల్లు రాంబాబు, ముత్తవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు



చౌటుప్పల్, మేజర్ న్యూస్: రైస్ మిల్లర్ల వద్ద లారీలు ఆగుతున్నాయని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ఆదివారం మండలంలోని నేలపట్ల, మార్కెట్ యార్డులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని సూచించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేశారని, కొనుగోలు చేసినంత వరకు రైతులకు ఖాతాలు డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇప్పటివరకు 92 మంది రైతులు కాంటా వేస్తే 80 మంది రైతులకు డబ్బులు జమ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, ఎవో ముత్యాల నాగరాజు, ఆర్ఐ సుధాకర్, సిసి నరసింహ, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## భీమలింగం శివయ్య కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ, మేజర్ న్యూస్ః**మండల పరిధిలోని సంగెం గ్రామంలో భీమలింగం శివయ్య కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివయ్యను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూత రమేష్ రాజు మాజీ వైస్ ఎంపీపీ బాతారాజు ఉమా బాల నరసింహ నాయకులు పల్సం సతీష్ గౌడ్ బద్ధం సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ బిఆర్ఎస్ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేష్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండలంచేపూరు,తెరాటి గూడెం గ్రామాలలో ఎన్ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన 48 నుండి 72 గంటలలోపు రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ అవుతాయని, చెల్లింపులలో జాప్యం ఉండదని స్పష్టం చేశారు. రైతులు ఈ కేంద్రాలను సద్విని యోగం చేసుకొని, ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అవసరమైన వారికి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసు, ఏవో మాధవరెడ్డి, సెంటర్ నిర్వాహకులు పల్లెబోయిన నాగయ్య వలిశెట్టి వెంకటయ్య, కత్తి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీటీసీ వలిశెట్టి మల్లయ్య, గుంజె శేఖర్, కిలారి రామలింగయ్య, నడ్డి శంకర్, కొమ్ము రామలింగయ్య,వలిశెట్టి హరి, పగడాల నాగేష్, జానపాటి చంద్రయ్య, కట్టెబోయిన నాగరాజు, కొట్టే అనిల్ ,కట్టిపోయిన శ్రీను ,నిరసనమెట్ల హరి, కట్టెపోయిన సత్తయ్య ,మల్లెబోయిన సోమేష్ ,కన్నబోయిన సైదయ్య, సత్తయ్య, పాల్గొన్నారు.

# 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయాలి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు తక్షణమే రుణమాఫీ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని, కోరుతూ నవంబర్ 20న హైదరాబాద్ రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు.సోమవారం నాడు బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని పద్మశాలి భవనంలో ఆయనమాట్లాడుతూ చేనేత కార్మికులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడచిన నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి టెస్కోకు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, మరణించిన చేనేత కార్మికులకు నేతన్న భీమా నెలల కొద్ది కాలయాపన చేయకుండా తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని, అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియోట్యాగ్ నిరంతరప్రక్రియగా కొనసాగిస్తూ అందరికీ గుర్తింపుకార్డులు ఇవ్వాలని, గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్టుగా చేనేత వస్త్రాలైన చీర, దోతి, లుంగీలు అందించాలని, చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో కొత్త రుణాలు ఐదు లక్షల వరకు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు చెరుపల్లి రఘుపతి నేత, జిల్లా కార్మిక సంఘం నాయకులు కందగట్ల గణేష్ నేత , పున్న నాగార్జున నేత , చెరుపల్లి రాములు నేత, మిర్యాల నరేందర్ నేత , పెండెం నర్సింహా నేత,గంజి రామచంద్రం నేత , పున్న చంద్రశేఖర్ నేత, మిర్యాల వాసుదేవ్ నేత , నేతచెరుపల్లి వేణు నేత, మిర్యాల గోవర్ధన్ నేత, ఈపూరి వెంకటేష్ నేత ,గోడిశాల సూర్యనారాయణ నేత , ఈపూరి రామయ్య నేత, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బస్సు ప్రచారజాత కరపత్రం ఆవిష్కరణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్** :దేశ స్వాతంత్రం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నిర్వహించిన పోరాటాలను త్యాగాలు నేటి యువతరాన్ని గుర్తు చేస్తూ నవంబర్ 15 నుంచి 21 వరకు రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఫ్లోరైడ్ మూసీ కలుషిత జలాలతో, పరిశ్రమల రసాయనాల కాలుష్య ప్రాంతంగా మారి పుట్టబోయే శిశు నుండి పలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆరోపించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం సారథ్యం వహిస్తున్న బస్సు జాత ఈనెల 19న చౌటుప్పల పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా, డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభలో 45 దేశాల ప్రతినిధులు పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్,టంగుటూరి రాములు, రొండి నరసింహ, నీళ్ల బిక్షపతి ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్దిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం,రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అల%శీ%కరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రమేష్ ఐపీఎస్, ఐజి తెలంగాణ స్పోర్ట్స్ లాజిస్టిక్స్ వీరికి వేద మండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేశారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన



**మోత్కూర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజా పాలన కొనసాగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూర్ మున్సిపాలిటీ లోని 12 వార్డుల అభివృద్ధికి టియుఎఫ్ఐడిసి నుంచి మంజూరైన ఐదు కోట్ల రూపాయల నిధులతో మున్సిపల్ పరిధిలోని జామ చెట్ల బావి కొండాపురం గ్రామాల మధ్య బీటి రోడ్డు పనులకు, వెంకటేశ్వర కాలనీ, అంగడి బజార్ లో సిసి రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఈ ప్రాంతానికి చెందిన వాడునని మోత్కూర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారము దశల వారీగా అభివృద్ధి పనులు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్, పబ్లిక్ హెల్త్ డి ఈ మనోహర,సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మేనేజర్ ప్రభాకర్, ఏఈ సురేష్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్ర గౌడ్, నాయకులు ఎ అవిలుమల్లు, దబ్బెటి విజయ రమేష్, వెంకటయ్య,సురేష్,రాజు, శ్రీకాంత్,నాగేష్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల డబ్బులు రూ. కోటి 50 లక్షలు స్వాహా

### కలెక్టర్, ఎస్పీ కి ఫిర్యాదు
### కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
### ఫిర్యాదు చేసిన మహిళా సంఘాల లీడర్లు



**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కేశరాజుపల్లికి చెందిన లింగంపల్లి వాహిని 12 సమ భావన సంఘాలకు బుక్ కీపర్ (ఆర్పి) గత పది సంవత్సరాలు గా పనిచేస్తూ, మహేష్,కృష్ణ ఐ సి ఐ సి బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి రూ.1.50 కోట్లు స్వాహా చేశారని సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు 12మహిళ సంఘాలమహిళలు ధర్నా చేపట్టారు.అనంతరం ఇరువురుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.అనంతరంజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా రుణాల పేరుతో మా యొక్క ఆధార్ కార్డులు,బ్యాంక్ ఖాతాల డాక్యుమెంట్స్ తన వద్ద ఉంచుకొని మా సంతకాలు ఫోర్జరీ చేసి,రూ.కోటి 50 లక్షలు స్వాహా చేశారని,వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, మా డబ్బులు రికవరీ చేసి మా ఖాతాలో జమ చేయాలనివారు డిమాండ్ చేశారు.ఈనెల14న ఐసిఐసి బ్యాంక్ మేనేజర్‌తో మేంసంప్రదించి అడగడంతో,ఫీల్డ్ అసిస్టెంట్స్ మహేష్,కృష్ణ జాబుకు రీజన్ చేసి వెళ్లిపోయారని, మేనేజర్ చెప్పాడని,త్వరలో మరిన్ని విషయాలు తెలియపరుస్తామని మేనేజర్ పేర్కొనడం అనుమానాస్పదంగా ఉందని వారి ఆరోపించారు. మేమంతా కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తూ మా కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మాకు ఎటువంటి ఆస్తులు లేవని కష్టపడి నెలనెలా పొదుపు చేశామని,మా డబ్బులు మాకు ఇప్పించాలని అధికారులను కోరారు.బుక్ కీపర్ పై,బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్స్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలు సావిత్రమ్మ, ఎల్లమ్మ, అందాలు, కోటమ్మ, సరోజ, సోమమ్మ,పాపమ్మ, ఎస్ కే రహేన,మంగమ్మ,సంధ్యారాణి, ధనమ్మ,సత్తెమ్మ, కలమ్మ, సౌందర్య,స్వప్న,నాగమణి, మమత,సైదమ్మ, అమరావతి, శ్రీదేవి, హారిఫా, సరిత, శిరీష, సునీత,తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లి పద్మ మృతి బాధాకరం

**చింతపల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచేపల్లి .మధు మాతృమూర్తి దాచేపల్లి పద్మ ఆకాల మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకట్ రెడ్డి అన్నారు.చింతపల్లి ఆమె స్వగృహంలో ఆమె మృ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి. అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి .చంద్రశేఖర్,బిఆర్ఎస్ నాయకులు జెల్ల. యాదగిరి, వందనపు. ఆంజనేయులు,యం.డి. ఖాలేద్,సిమర్ల .శ్రీను యాదవ్, ఆర్య వైశ్య సంఘం నాయకులు , బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి శంభులింగేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వర స్వామి దేవాలయం నందు నాలుగవ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామివారి శాంతి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలను కాచవరపు చందర్ రావు వసంత దంపతులు, కుమారులు సాయి లోకేష్, జశ్వన్, పూలదండలను యరగాని సతీష్ విజయలక్ష్మిలు అందజేశారు.కార్యక్రమంలోసాముల శివారెడ్డి, గూడెపు శ్రీనివాస్ ,ఆలయ కమిటీ చైర్మన్ చిమట సైదులు, పిల్లల మర్రి వెంకటరమణ ఉమా మల్లిక, కంప సాటి అంజయ్య సైదమ్మ, సుధగాని రాములు, మట్టపల్లి, సుధాకర్, అంజయ్య, భక్తులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయాలి



**మర్రిగూడ, మేజర్ న్యూస్ :** సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ అన్నారు సోమవారం ఆయన సిపిఐ కార్యాలయ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన అంతం అందించడంలో సిపిఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిందని గుర్తు చేశారు. దేశంలో ప్రజల హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ ది అని కొనియాడారు. డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ బస్సుజాతను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,బాల నరసింహ ఆధ్వర్యంలో రేపు 18న మర్రిగూడ మండల కేంద్రానికి వస్తున్నారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి ,మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ పాల్గొన్నారు.

# సిపిఐ జాతను జయప్రదం చేయాలి

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** ఖమ్మంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం నవంబర్ 15న బాసరలో ప్రారంభమై, తుంగతుర్తి లో 23వ తేదీన ప్రారంభమై నాగారం, తుంగతుర్తి,మద్దిరాల,నూతనకల్ మండలాలలో జరుగు జాతరను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. సోమవారం మల్లీశ్వరి థియేటర్లో నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత మాట్లాడాతూ గడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. 100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. నిరంకుశ నిజాం సర్కారును తరిమి కొట్టి,తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3000 గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. రాజాభరణాల రద్దు, భూసంస్కరణ చట్టాలు, 18 సంవత్సరాల ఓటు హక్కు, అందరికీ విద్య,వైద్యం కోసం పోరాటాలు చేసి సాధించుకొని, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల కోసం పోరా



డిందన్నారు. ఈ జాతలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ రానున్నారు. వారికి ఘనమైన స్వాగతం పలికి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుమలగిరి,నూతనకల్, తుంగతుర్తి,మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్, పాల్వాయి పున్నయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాజా రామ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, కే రామస్వామి,తిపిరాల శ్రీకాంత్,ఎండి ఏక్ బాల్ ,యానాల వెంకట్, పురుషోత్తం, నాగుల గాని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు కాలయాపన లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ జయమ్మ జడ్పీ సీఈవో శోభారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ప్రమాద స్థలం పరిశీలన



**నాగారం, మేజర్ న్యూస్:** ప్రజల భద్రత రక్షణలో భాగంగా నాగారం పోలీస్ స్టేషన్ పరిధి నాగారం మండల కేంద్రంలో జనగామ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సంబంధిత పోలీస్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఎస్పీ మాట్లా డుతూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసు సిబ్బంది అత్యం౯ అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.అతి వేగంతో వాహనాలు నడపవద్దని రోడ్డు భద్రత నియ మాలు పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట డిఎస్పీ ప్రసన్నకు మార్, సిఐ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు ఉన్నారు.

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణంలోని హౌజింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ డిమాండ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం కాలనీలో పైప్ లైన్ వేయడానికి తోవ్వడం జరిగింది. 10 రోజులు అవుతున్న నేటికి పనులు పూర్తి చేయలేదు. తవ్వి పైప్ లైన్ వేసినారు, మీకు ఇష్టముంటే పైప్ లైన్ కలుపుకోండి లేకుంటే లేదు అని చెప్పడంతో ఇంటి యజమానులు 3000 ఖర్చుపెట్టి పైప్ లైన్ డ్రైనేజీలో కలపడం జరిగింది, తవ్వినప్పుడు మున్సి పల్ నల్ల పైపులు కూడా డ్యామేజ్ అవ్వడంతో ప్రతి ఇంటికి 2000 ఖర్చుపెట్టి నల్ల కలెక్షన్లు సొంతంగానే తీసుకోవడం జరిగింది. తవ్విన మట్టి తీయకపోగా మ్యాన్ హెూల్ పై కవర్ వేయకపోవడంతో విపరీతమైన దోమలు పెరిగిపోయి నాయి, ఇంటి లోపలికి వెళ్లాలన్న వృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు గల్లీలో చెత్త బండి రావడం లేదు త్రాగడానికి నీళ్లు సప్లై చేసే మినరల్ వాటర్ ఆటో రావడం లేదు,వాహనాలు ఇంటి నుండి దూరంగా పెట్టి రావడంతో వాహనాలు పోతాయని భయం కూడా ఉంది హౌసింగ్ బోర్డ్ లో నిత్యం దొం గతనాలు జరుగుతూనే ఉంటాయి, దీనివల్ల కాలిని వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పనులలో ఆలసత్యం వహించి కాలనీ వాసులను ఇబ్బంది లకుగురిచేసిన కాంట్రాక్టర్పై చర్యలుతీసుకోవాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు, విషయాన్ని మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## బుర్రి వెలిశయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**చివ్వెంల,మేజర్ న్యూస్:**సిపిఎం నాయకులు బుర్రి వెలిశయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం చివ్వెంల మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బుర్రి వెలిశయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సంతాప సభ మండల కేంద్రంలోని వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయనమాట్లాడుతూ చివ్వెంల గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతానికి వెలిశయ్య చేసిన కృషి మరువలేనిది అన్నారు. సివిల్ సప్లై హమాలి యూనియన్ లో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బొప్పాని సులేమాన్, రిటైర్డ్ తాసిల్దార్ సిపిఎం అభిమాని నాయకులు పెరుమాళ్ళ రాజారావు , సిఐటియు జిల్లా నాయకులు వేల్పుల అమ్మయ్య, కార్మికులు కొండేటి ఏసు, బుర్రి నవీన్, ఏర్పుల వీరయ్య, గుగులోతు వెంకన్న, లింగయ్య, బచ్చలి కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాటి వెంకటరెడ్డి మృతి బాధాకరం



**నడిగూడెం, మేజర్ న్యూస్ :** కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.నడిగూడెం మండల కరివిరాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గార్లపాటి.సురేందర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందా రని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్ల%శీ%.మల్లయ్య యాదవ్ పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులు పల్లా.నర్సిరెడ్డి, సీనియర్ నాయకుల అనంతుల ఆంజనేయులు,మాజీ జడ్పీటీసీ మార్తి ఉపేందర్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన కన్నె ఈశ్వరమ్మ ఆకాల మృతి చెందగా కోక బి. ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం ఆమె మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈశ్వరమ్మ అంత్యక్రియలు నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు కోక బిక్షం 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు చింతల చిన్న వెంకట్ రెడ్డి, భూపతి బుచ్చి రాములు, గిరగాని వెంకన్న, ఆకుల చిన్న రవి, పారుపల్లి కృష్ణబాబు, వేముల వెంకన్న, చుక్క నరేందర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు 19న జట్ల ఎంపికలు

**కోదాడ, మేజర్ న్యూస్:** 51వ జూనియర్స్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా జట్లు ఈ నెల 19వ తేదీ న కోదాడలోని కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో బాల, బాలికల జట్లను సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు, అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహ రావు సోమవారంఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 20 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, బాలికలు 65కేజీలు, బాలురు 75కేజీల లోపు బరువు కలిగి ఉండాలి అన్నారు. ఆధార్ కార్డు, పాస్ ఫోటో వారి వెంట తీసుకుని 19 తేదీన ఉదయం 8:00 గంటలకు రిపోర్ట్ చేసి పేరు,పూర్తి వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన




**నాగారం, మేజర్ న్యూస్:** ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో సోమవారం నానో యూరియా, నానో డీఏపీ వాడిన రైతు ఇంద్రసేనరెడ్డి మిర్చి పంటలో క్షేత్ర సందర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది.మిర్చి సాగు చేసే రైతులు నానో డిఏపీ నానో యూరియా వాడిన మిర్చి పంట ఫలితాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.నానో యూరియా మరియు నానో డిఏపి యొక్క ఉపయోగాలను రైతు సోదరులకు కంపెనీ ప్రతినిధులు వివరించడం జరిగింది.ఇఫ్కో సంస్థ అందిస్తున్న ఉచిత ప్రమాద బీమా సౌకర్య సంకటహరణ బీమా యోజన పథకం ఉచిత ప్రమాద భీమా ప్రయోజనాలను రైతు సోదరులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా నాగారం మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ కోసం రైతులు తప్పనిసరిగా నానో ఎరువులను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని వారం రోజుల్లో ప్రజావాణి పిర్యాదుల స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తనని తెలిపారు.కోర్ట్ కేసులు ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే తదుపరి వాయిదా నాటికి కౌంటర్ పైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం అవసరం ఉంటే తెలియజేయాలనీ అలాగే ప్రభుత్వ కార్యాలయాల కి చెందిన భూముల వివరాలు రికార్డ్ లలో అప్డేట్ చేయాలని అన్నారు.జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించాలని అలాగే పురోగతి పై నివేదికలు వెబ్ లింక్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు.నషా ముక్తా భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో మాదక ద్రవ్యాలను అరికట్టుటకై ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని విద్యాసంస్థలలో అలాగే గ్రామ స్థాయి లో ప్రతిజ్ఞ చేపించాలని అధికారులను ఆదేశించారు.

**బాల్య వివాహాలు రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ..**

మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యం లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ తెలంగాణ 30 రోజులు (1నవంబర్-2025 నుంచి 1 డిసెంబర్ - 2025) ప్రత్యేక ప్రచారం సదస్సు లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమం కి చెందిన పోస్టర్ అలాగే టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 24 దరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 4,జిల్లా ఇరిగేషన్ అధికారికి 2,సోషల్ వెల్ఫేర్ అధికారికి 2,మిగిలిన 10 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 42 దరఖాస్తు లు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , ఆర్డీఓ వేణు మాదవ్,మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి,జడ్పీ డిప్యూటీ సిఈఓ శిరీష, డిఎస్‌సిడిఓ కే.దయానంద రాణి,డిపిఓ యాదగిరి,డిఈఓ ఆశోక్,డిఐఈఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ,అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## ఈనెల 25 టెండర్ కం బహిరంగ వేలం

**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ వస్తువుల హక్కులను ఏడాది కాలానికి (2026) కల్పించుటకు ఈనెల 25న టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లడ్డు పులిహోరకు రూ. రెండు లక్షలు, గాజుల అమ్మకాలకు రూ. ఒక లక్ష, బొమ్మలు, కిరాణా సామాగ్రి అమ్ముకొనుటకు రూ. 50 వేలు, ఆలయ ఫంక్షన్ హాల్ రూ.50, దేవస్థానం వద్ద ఫోటోలు తీయుటకు రూ. 20,000 చొప్పున డిడి చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. 25వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటలోపు షీల్డ్ టెండర్ కు ఏదైనా జాతీయ బ్యాంకులో తెలంగాణ బ్యాంకు నల్లగొండ బ్రాంచ్ నందు చెల్లుబాటు అయ్యే విధంగా తీసిన డిడిని జతపరిచి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన టెండర్ బాక్స్ లో వేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలిసిన గండు బస్వయ్య యాదవ్



**బీబీనగర్,మేజర్,న్యూస్:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసం లో శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడు గండు బస్వయ్య యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మండల పరిధి చిన్న కొండూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ ఆధ్వర్యంలో ఉచిత రక్తపోటు మధుమేహ పరీక్షలు నిర్వహించారు.ప్రజలకు ఉచితంగా రక్తపోటు మధుమేహ పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్ మాట్లాడుతూ.. సమతుల్యం లేని ఆహారం తీసుకోవడం వల్ల అలసట, బలహీనమైన రోగనిరోధక శక్తి, అధిక కొలెస్ట్రాల్, రక్తపోటు, అధిక రక్త చక్కెర, ఊబకాయం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రతి ఆదివారం పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో చేస్తున్న ఉచిత కంటి పరీక్షలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యుడు గోశిక కరుణాకర్, కార్యదర్శి ఎండి అతహార్ పాష, ఉప్పు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, చింతల సుదర్శన్, చెరుకు రమేష్, చెరుకు అడవయ్య, లక్ష్మమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.ద

## కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు



**నూతనకల్,మేజర్ న్యూస్:** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా మహిళలు, శివ, ఆంజనేయ,అయ్యప్ప మాలధారణ స్వాములు,భక్త ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించి కుంకుమార్చన, పుష్పార్చన, అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం




**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల శ్రేయస్సుకై దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం, నేత్ర శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రామణి అన్నారు.సోమవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలలో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్య నేత్ర శిబిరాలను ఆమె ప్రారంభించారు. ఈ శిబిరాలలో సుమారు వందమంది విద్యార్థిని విద్యార్థులకు నేత్ర పరీక్షలను, వైద్య ఆరోగ్య పరీక్షలను డాక్టర్ జయంత్ డాక్టర్ శివ పర్యవేక్షణలో చేసి విద్యార్థులకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం దివిస్ చేస్తున్న పలు సేవలను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ బాబు, సుజాత, అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ,జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** నూతనంగా ఏర్పడిన రాజపేటతండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ నిర్మాణము చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, ఎంపీడీవో జీసి మునయ్య, మండల పంచాయతీ అధికారి రవికుమార్, నాయకులు కొడాల వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, పులిమామిడి నర్సిరెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, పి ఆర్ ఏ ఈ ప్రశాంత్, బిచ్చు నాయక్, అక్బర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కేసారం, బాలంపల్లి గ్రామాల నుండి రాయగిరి ఉన్నత పాఠశాలకు వెళ్ళే బడి పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కేసారం గ్రామము నుంచి రాయగిరి ఉన్నత పాఠశాలకు వెళ్ళేందుకు గతములో ఆర్టీసీ బస్సులు ఉదయం, సాయంత్రం వేళల్లో నడిచేవని, ప్రస్తుతం బస్సులు రావడం లేదని వారు కలెక్టర్ కు తెలిపారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరం విద్యార్థులు అడవిమార్గాన నడిచి వెళ్ళేటకు అవకాశం లేదని, ఆటో చార్జీలు చెల్లించలేక పోతున్నామని వారు కలెక్టర్ కు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో విద్యార్థుల తల్లిదండ్రులు కాశపాక కవిత,ఎస్.మున్నీ ఎస్ శారద,పి.యామిని సిహెచ్ లలిత, సిహెచ్ అనిత,యాదయ్య రవి, నర్సింహ,బాలస్వామి మహేష్, రాజు పాల్గొన్నారు.

## కమర్షియల్ కాంప్లెక్స్ కి భూమి పూజ



**మర్రిగూడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న పాత గ్రామపంచాయతీ స్థలంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, నాయకులు యాసిన్ అలీ, రాపోలు శ్రీశైలం, పల్లె మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, బండ యాదయ్య, పగడాల యాదయ్య, శేషగిరి, పాల్గొన్నారు.